**Press Release**
**03.08.2025**

# Metro Rail Corridor Expansion Accelerates in Old City

## Number of Affected Properties Reduced

## Pillar Marking Begins; Daily Review by MD NVS Reddy

The road widening works for the proposed Metro Rail corridor between MGBS and Chandrayangutta in Hyderabad's Old City have gained momentum. HAML Managing Director Shri NVS Reddy stated that the alignment has been carefully designed to be optimal while minimizing the number of affected properties.

He mentioned that daily review meetings are being conducted with engineering and revenue officials to monitor progress. “Initially, we estimated that around 1,100 properties would be impacted. However, through engineering redesign and realignment, we’ve brought that number down to about 900,” said Mr. Reddy. So far, awards have been issued for 412 properties, and demolition work has been completed for 380 properties. Compensation totaling ₹360 crore has already been disbursed to affected property owners.

Mr. Reddy acknowledged the many challenges faced during the land acquisition and demolition process. "In this dense urban area, houses are closely packed, and many overhead electricity cables and utility lines pose additional complexity. We're proceeding cautiously to avoid disruptions and are carrying out works mainly at night to minimize inconvenience to the public," he added. A detailed action plan has been prepared to acquire the remaining properties and complete demolitions quickly.

On the construction front, the groundwork for starting metro works is underway. Locations for upcoming metro pillars have been identified and marking work has commenced. The pillars, which will support the viaduct, will be spaced approximately 25 meters (about 82 feet) apart.

To prepare for metro stations and pillars, a geotechnical agency has been appointed to conduct soil bearing capacity tests, which will begin shortly. A DGPS survey has also been carried out to finalize locations without disturbing historical or sensitive structures. Temporary Bench Mark (TBM) locations have been fixed on the ground to aid in survey work during the construction phase.

In the areas where metro stations and pillars will be located, arrangements are being made to shift underground sewerage, water pipelines, stormwater drains, and overhead electricity lines. As per the directions of Chief Minister Shri Revanth Reddy, all overhead electric lines will be converted to underground cabling. Mr. Reddy informed that departments like the Water Board, GHMC, and TSSPDCL have been asked to submit their estimates in the coming days.

Metro officials, along with field staff from respective departments, are working round-the-clock to identify and safeguard key utilities, ensuring seamless coordination for swift execution of the project.

<<>>

పత్రిక ప్రకటన

03.08.2025

**పాతనగరంలో మెట్రో రైల్ మార్గం విస్తరణ పనులు వేగవంతం...**

**ప్రభావిత ఆస్తుల సంఖ్య కుదింపు**

★పిల్లర్ల మార్కింగ్ ప్రారంభం ; రోజువారీగా సమీక్షిస్తున్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి★

ఎంజీబీఎస్ నుండి చంద్రాయన్ గుట్ట మధ్య మెట్రో రైల్ కారిడార్ ఏర్పాటుకు సంబంధించిన రోడ్ విస్తరణ పనులు వేగవంతం అయ్యాయి. ఏడున్నర కిలోమీటర్ల మార్గంలో అలైన్మెంట్ అద్భుతంగా ఉండేలా చర్యలు చేపట్టామని, ఈ మార్గంలో రోడ్ విస్తరణ వల్ల ప్రభావితం అయ్యే ఆస్తుల సంఖ్యను తగ్గించేలా మార్గాన్ని రూపకల్పన చేశామని హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. మెట్రో పనులకు సంబంధించి ఇంజినీరింగ్, రెవిన్యూ అధికారులతో రోజు వారీ సమీక్షలు నిర్వహిస్తున్నామని అయన అన్నారు. ముందనుకున్న అంచనా ప్రకారం 1100 ఆస్తులు ఈ విస్తరణలో కూల్చవలసి ఉంటుందని భావించామని, కానీ ఎలైన్మెంట్ ను ఇంజనీరింగ్ నవకల్పన ద్వారా సరిదిద్దటం వల్ల ఆ సంఖ్య 900 వరకు తగ్గిందని ఆయన తెలిపారు. వీటిలో ఇప్పటికే 412 ఆస్తులకు సంబంధించిన అవార్డులు జరీ చేశామని, 380 ఆస్తుల కూల్చివేతలు ఇప్పటివరకు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. వీటి కోసం రు. 360 కోట్ల నష్టపరిహారం ప్రభావిత ఆస్తుల వారికి చెల్లించామని అన్నారు.

ప్రభావిత ఆస్తులను స్వాధీనం చేసుకుంటూ, కూల్చివేతలు చేసి అవశేషాలను తొలగించడంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించి పనులు ముమ్మరంగా చేపడుతున్నామని మెట్రో ఎండీ తెలిపారు. ఇక్కడ ఇళ్లు ఒకదానిని ఒకటి ఆనుకుని ఉండటం వల్ల, పైగా ప్రతి కట్టడానికి సంక్లిష్టమైన విద్యుత్ లైన్లు, ఇతర కేబుళ్లు వ్రేలాడుతూ ఉండడంతో వాటిని చాలా అప్రమత్తంగా తొలగిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. సాధారణ జనజీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అర్ధరాత్రి సమయాల్లో విస్తరణ పనులు ముమ్మరంగా చేస్తున్నామని ఆయన చెప్పారు. మిగిలిన ఆస్తుల స్వాధీనానికి మరియు త్వరితగతిన కూల్చివేతలు పూర్తిచేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు ఆయన వెల్లడించారు.


మరో వైపు మెట్రో నిర్మాణ పనులు ప్రారంభించడానికి వీలుగా చర్యలు చేపట్టామని మెట్రో ఎండీ తెలిపారు. ఈ కారిడార్ లో వచ్చే పిల్లర్ల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించి వాటిని మార్కింగ్ చేసే పని ప్రారంభం అయిందని ఆయన తెలిపారు. వయాడక్ట్ ను నిలిపే పిల్లర్ల మధ్య 25 మీటర్ల (సుమారు 82 అడుగులు) దూరం ఉంటుందని ఆయన చెప్పారు. మెట్రో స్తంభాలు, స్టేషన్లు వచ్చే చోట భూసామర్థ్య పరీక్షల కోసం ఏజెన్సీని నియమించామని, త్వరలో భూసామర్థ్య పరీక్షలు కూడా చేపడతామని ఆయన వెల్లడించారు. చారిత్రక మరియు ఇతర సున్నిత కట్టడాలకు  అంతరాయం కలగకుండా, పిల్లర్  మరియు మెట్రో స్టేషన్ల స్థానం నిర్ణయించేందుకు DGPS సర్వే నిర్వహించామని ఆయన తెలిపారు. నిర్మాణ సమయంలో సర్వే సులభంగా జరిగేలా భూమిపై తాత్కాలిక బెంచ్ మార్క్ (TBM) లొకేషన్లు నిర్ణయించినట్టు ఆయన స్పష్టం చేశారు.

పిల్లర్లు, స్టేషన్లు వచ్చే ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటి లైన్లు, మంచినీటి లైన్లు, వరదనీటి డ్రైన్లు, పైన వేలాడే విద్యుత్ లైన్లు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం విద్యుత్ లైన్లను అండర్ గ్రౌండ్ లేబుళ్లు గా మారుస్తామని తెలిపారు. ఇందుకోసం వాటర్ బోర్డు, జీహెచ్ఎంసీ, టీజీఎస్పీడీసీఎల్ విభాగాల నుండి వచ్చే కొద్ది రోజుల్లో అంచనాలు సమర్పించవలసిందిగా కోరామని ఆయన చెప్పారు. ఆయా శాఖల అధికారులతో మెట్రో అధికారులు రేయింబవళ్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ ముఖ్యమైన యుటిలిటీస్ ని గుర్తించే పని చేపట్టారని శ్రీ ఎన్ వి ఎస్ రెడ్డి తెలిపారు.

<<>>


L&T-KOMATSU


حیدرآباد ایرپورٹ میٹرو لمیٹڈ
HYDERABAD AIRPORT METRO LTD


L&T-KOMATSU


L&T-KOMATSU




حیدرآباد ایرپورٹ میٹرو لمیٹڈ
HYDERABAD AIRPORT METRO